**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది : 10.11.2017.**

# <u>హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదంలో గాయాలతో బయటపడిని డెంటల్ డాక్టర్</u>

విజయవాడ నగరం నందు ఏదో ఒక ప్రాంతంలో జరుగుతున్న రొడ్డు ప్రమాదాలు గురించి విశ్లేషిస్తే ఎక్కువ మంది తలకు గాయమై మృతి చెందడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు, విజయవాడ నగరమందు సురక్షిత మరియు ప్రమాద రహిత ప్రయాణం అదే విధంగా ట్రాఫిక్ క్రమబద్దీకరణకు నగర పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకుని వాటిని అమలు చేయడం జరుగుతోంది.

విజయవాడ, ఎనికేపాడుకు చెందిన చాగంటి సూర్యదీప్ (26) డెంటల్ డాక్టర్‌గా విజయవాడ అశోక్ నగర్ శ్రీ కృష్ణ డెంటల్ హాస్పటల్ నందు పనిచేస్తున్నాడు ది.09.11.2017వ తేది ఉదయం తన ఇంటి వద్దనుండి తనకున్నటువంటి మోటారు బైకుపై ఎనికేపాడు నుండి పిన్నమనేని హాస్పటల్‌కు వెళ్ళి తిరిగి ఇంటికి వస్తుండగా సుమారు 09.30 గంటల ప్రాంతంలో రైతుసాధికారిక వద్దకు వచ్చు సరికి హైవే మీద మొక్కలను తడుపుతున్న వాటర్ ట్యాకర్ గల ట్రాక్టర్‌ను ప్రమాద వశాత్తు వెనుక వైపున వెళ్ళి గ్రుద్దటంవలన తలకు హెల్మెట్ ఉండటం వలన స్వల్ప గాయాలతో బయట పడటం జరిగింది. హెల్మెట్ ధరించటం వలన తన విలువైన ప్రాణాలను కాపాడుకోవడం జరిగింది.

ఈ క్రమంలో గత కొద్ది రోజులుగా విజయవాడ నగరం నందు హెల్మెట్‌ను ధరించుట వలన రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు తమ ప్రాణాలు రక్షించు కోవచ్చునని అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన వాహనచోదకులు వారి గమ్య స్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చుని అదేవిధంగా హెల్మెట్‌పై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లు ప్రజల రక్షణ కోసమేనని, హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి హెల్మెట్ ధరించాలి అని హెల్మెట్ యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరుగుతున్నది.

ఈ సందర్భంగా విజయవాడ లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతీ రాణా ఐపిఎస్ గారు మాట్లాడుతూ... హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన డెంటల్ డాక్టర్ గారు తన విలువైన ప్రాణాలను కాపాడుకోవడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.

-- xx --